01ATP09F_01ATP09F.qxd 09-02-2026 PM 10:35 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

మంగళవారం 10 ఫిబ్రవరి 2026 పేజీలు : 04

తాడిపత్రిలో వైసిపికి బిగ్‌షాక్

-వైసిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు గయాజ్‌బాష పార్టీకి గుడ్‌బై

-11న టిడిపిలో చేరిక

గయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తాడిపత్రిలో వైఎస్ఆర్‌సిపికి బిగ్‌షాక్ తగిలింది. వైసిపి జిల్లా మైనార్టీ అధ్యక్షులు గయాజ్‌బాష (మున్నా) పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఈ నెల 11వతేదీన జె.సి ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరుతున్నట్లు ప్రకటించారు. సోమవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తన తండ్రి నజీర్‌సాహెబ్ వారసునిగా 2013లో రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ప్రజలకు తన సొంత ఖర్చుతో సేవ చేయడం జరిగిందన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత మరింత సేవ చేయవచ్చన్న ఆశాభావంతో వున్న తనకు కొంతమంది నాయకుల వల్ల ఇబ్బందులు పడ్డానన్నారు. 2024 ఎన్నికల్లో మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, జె.సి పవన్ వచ్చి టిడిపిలో చేరాల్సిందిగా ఆహ్వానించారన్నారు. కొన్ని సమస్యల వల్ల దాదాపు 4 సంవత్సరాల నుండి రాజకీయాలకు దూరంగా వున్నానన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీ చేసినప్పుడు తమ పార్టీలోని వారే తాను ఓడిపోవడానికి ప్రయత్నించారని వారి వల్ల ఓటమి చెందాల్సి వచ్చిందన్నారు. పార్టీ కోసం శక్తివంచనలేకుండా పనిచేసినా తగిన గుర్తింపు లభించలేదన్నారు. తాడిపత్రిలో జె.సి ఫ్యామిలీ పట్టణాభివృద్ధి కోసం చేస్తున్న పనులు చూసి వారి మనస్తత్వాన్ని అర్థం చేసుకుని టిడిపిలో చేరడానికి నిర్ణయం తీసుకున్నానన్నారు. నన్ను నమ్ముకున్న వారి కోసం రాజకీయంగా ముందుకెళ్లడానికి నిర్ణయం తీసుకున్నానన్నారు. జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో పనిచేయడానికి ఆసక్తి చూపడంతో వారు పార్టీలో చేర్చుకోవడానికి ఆహ్వానించారన్నారు. ఈ నెల 11న తన పార్టీ కార్యాలయం వద్దకు మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి వచ్చి తనను పార్టీలోకి చేర్చుకుంటారని గయాజ్‌బాష తెలియచేశారు.

ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ , జేసీ తదితరులు

శ్రీసత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త ప్రతినిధి:

రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ లోని వి సి హాల్ నుండి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్, జెసి మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు రాష్ట్ర మంత్రులు,రాష్ట్ర సెక్రటరీస్థాయి అధికారులు, రాష్ట్ర స్థాయి శాఖాపతులు, ఆయా జిల్లాల జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, జిల్లా, డివిజన్ మండలం స్వర్ణ పంచాయతి ఉద్యోగస్తులు పాల్గొన్నారు. ఈ సమావేశం లో జాతీయ ఆర్థిక సర్వే 2025-26, జిడిపి మరియు జిఎస్‌డిపి, స్వర్ణఆంధ్ర పని సూత్రాల ఆమలు, రాష్ట్రములో అధాయని ఆర్జించు శాఖలు, కేంద్ర ప్రాయోజన పథకల అమలు, పురోగతి, పిపిపి ప్రాజెక్టు విధానములో పెట్టుబది ప్రతిపాదనలు, అవేర్,డెటాలెక్, పరిపాలన సాంకేతికత, ఆర్టిఫిసియల్ ఇంటలి జెన్స్, సాధనాల స్వీతరణపై ప్రత్యేక దృష్టి రియల్ టైమ్ గవరెన్స్, నైపుణ్య భివృద్ధిగా ఉపాధి, ఒక కుటుంబము ఒక పారిశ్రామికవేత్త, శాంతి భద్రతలు తదితర అంశాల అమలు, పురోగతి, తీసుకొనవలసిన చర్యలను చర్చించి దిశా నిర్దేశం చేశారు.

పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఆసరా సిఎంఆర్ఎఫ్

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

పేద మధ్యతరి తరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా నిలుస్తుందని, అనుకోని అత్యవసర వైద్య పరిస్థితుల్లో అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి నిజంగా వరమని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సోమవారం ఉదయం రాయదుర్గం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో 10 మంది లబ్ధిదారులకు రూ.21.72 లక్షల చెక్కులను అందజ ేశారు.ఇప్పటి వరకు రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా 265 మంది బాధితులకు మొత్తం రూ.2,12,28,816 ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వా రా అందించడం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు. వైద్య ఖర్చుల భారం వల్ల ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ఈ సహాయం ఎంతో ఊరటను కలిగిస్తోంద న్నారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి రాయదుర్గం నియోజక వర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ కౌన్సిలర్లు గాజుల వెంకటేశులు, సంపత్ కుమారి, బండి భారతి, క్లస్టర్ ఇంఛార్జి తలారి గంగాధర్, బిటి రమేష్, చాంద్, మహబూబ్ బాషా, బొల్లనగుడ్డం గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు

- జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ , ఎస్పీ సతీష్ కుమార్‌లు

శ్రీ సత్యసాయి జిల్లా, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త ప్రతినిధి

భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్.బి.ఐ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్, మరియు జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్, ఐపీఎస్ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు సరైన ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఆర్థిక అక్షరాస్యత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. సురక్షిత బ్యాంకింగ్ విధానాలు పాటించడం, డిజిటల్ లావాదేవీలను జాగ్రత్తగా నిర్వహించడం, పొదుపు అలవాట్లు పెంపొందించుకోవడం, ఆర్థిక మోసాల నుంచి రక్షణ పొందడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్తనపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథకాలు మరి యు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసా ద్, జిల్లా ఎస్పీ .ఎస్. సతీష్ కుమార్,ఇంచార్జ్ డిఆర్వో సూర్య నారాయణ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి నరసయ్య, డి ఎఫ్ ఓ చక్రపాణ్జి, దోమ పిడి విజ యప్రసాద్, డిపిఓ సమత, ఐసిడిఎస్ పిడి ప్రమీల, జడ్పీ సీఈవో, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్డిఎం) ఏ.వి. రమణ కుమార్, డి ఆర్ ఓ లు , ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

ఫారం పాండ్ నిర్మాణంలో ప్రయోజనం లేని ఇన్‌లెట్

కళ్యాణదుర్గం వాటర్‌షెడ్‌లో అంతులేని అక్రమాలు

- కాంట్రాక్టర్ అవతారం ఎత్తిన తాత్కాలిక ఉద్యోగి

- తనకున్న రాజకీయ పలుకుబడితో కోట్లకు పడగెత్తిన చిరుద్యోగి

- తనకు అడ్డు వచ్చేవారు ఎవరంటూ రెచ్చిపోతున్న వైనం

కళ్యాణదుర్గం రూరల్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

కళ్యాణదుర్గం వాటర్ షెడ్ విభాగంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి అంతులేని అక్రమాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయలు ప్రజాధనాన్ని పోగేసుకుంటూ ఆయన అక్రమాలు పెచ్చు మీరిపోయి కోట్లకు పడగెత్తడం ప్రజలను అసహ్యానికి గురి చేస్తోంది ఆయన చేస్తున్న అక్రమాల తంతు వార్త దినపత్రికలో సీరియల్ గా రాసుకుంటూ పోయినప్పటికీ అంతం లేకుండా పోతోంది.

వివరాల్లోకెళితే... కేంద్ర ప్రభుత్వం కరువు జిల్లాలలో భూగర్భ జలాల వృద్ధికి ఎంతో సదుద్దేశంతో చేపట్టిన వాటర్ షెడ్ పథకంలో భాగంగా డబ్ల్యు డి సి వాటర్ షెడ్ అభివృద్ధి కేంద్రం ద్వారా కళ్యాణదుర్గం మండలంలోని గోళ్ళ మైక్రో వాటర్ షెడ్ రూపొందించింది ప్రధానమంత్రి కృషి సంజయ్ యోజన 2.0 కింద చేపట్టిన ఫారం పాండ్ల నిర్మాణం రాక్ ఫిల్ డ్యామ్ పనులు చెక్ డ్యామ్ నిర్మాణాలు ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి ఉండాల్సింది పోయి స్థానిక ఉద్యోగుల పాలిట కోట్లు గుమ్మరించే పథకంగా మారిపోయిందన్న విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి ఆ విభాగంలో పనిచేస్తున్న ఓ ఉద్యోగి చివరకు కాంట్రాక్టర్ అవతారం ఎత్తి బినామీల పేరిట ప్రతి ఒక్క పనిని చేపడుతూ కిందిస్థాయి నుంచి పై స్థాయి వరకు కొంతమంది అధికారులను తన గుప్పెట్లో ఉంచుకొని సాగించిన ఈ తంతు చూస్తే మతి పోవాల్సిందే నన్న ప్రజలు ఆరోపణలు గుప్పిస్తున్నారు. గోళ్ళ వాటర్ షెడ్ పథకం నందు ఏడు కోట్ల రూపాయలను మంజూరు చేయగా ఆ పథకం కింద చేపట్టిన ఫారం పాండ్ల నిర్మాణం సిబ్బంది ఇంజనీరింగ్ ప్రతిభకు ప్రశ్నార్థకంగా మారిపోతోంది భూమి ఉపరితలానికి దిగువన ఉండాల్సిన ఇన్ లేట్ భూ ఉపరితలానికి పై భాగంలో ఉండటం నీరు పల్లము ఎరుగు అన్న సూత్రానికి భిన్నంగా తయారవడం ఇంజనీరింగ్ అధికారులకు పనితీరును అపహాస్యానికి గురిచేస్తుంది కింది నుంచి పై స్థాయి వరకు అధికారుల పర్యవేక్షణను ప్రశ్నిస్తోంది సంబంధిత జిల్లా స్థాయి అధికారులు కూడా పనుల పర్యవేక్షణకు వచ్చారా లేదా అన్న సందేహాన్ని కలిగిస్తోంది ఒకవేళ వచ్చి ఉంటే ఈ అనుమానం వారికి ఎందుకు కలగలేదు అన్న ప్రశ్న తలెత్తుతోంది అలాగే ఫారం పాండ్ల నిర్మాణం లోతు మూడు మీటర్లు ఉండగా రెండు మీటర్ల గుంతను తవ్వి తవ్విన మట్టితోనే ఉపరితలంపై ఒక మీటరు ఎత్తు పెంచడం ఆ ఉద్యోగి తెలివితేటలకు నిదర్శనంగా నిలుస్తోంది ఫారం పాండ్ల నిర్మాణం సమాచారాన్ని తెలియజేసే నామఫలకాలు కూడా అంతంత మాత్రంగానే వేసి జేబులు నింపుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి అలాగే నిర్మాణంలో యంత్రాల వాడకం ప్రభుత్వం అనుమతించడం ఆయనకు వరంగా మారింది ఉపాధి హామీ పథకం ద్వారా గతంలో తవ్విన గుంతల ప్రదేశంలోని చాలా మటుకు జెసిబిల ద్వారా తవ్వించి జేబులు నింపుకున్నారని బినామీ వ్యక్తుల పేరిట నిధులు కాజేసినట్లు తెలుస్తోంది ఈ విషయమై జిల్లా సాయి అధికారులకు గతంలో ఎన్నో ఫిర్యాదులు వెళ్లినప్పటికీ చర్యలు లేకపోవడంతో చివరకు ఉప ముఖ్యమంత్రి డిసీఎం పేషీ లోని అధికార యంత్రాంగానికి లిఖితపూర్వకంగానే ఫిర్యాదు చేసినట్లు సమాచారం అలాగే కళ్యాణదుర్గం ప్రాంతంలో పనులలో మంచి సొమ్ము చేసుకొని రుచి మరిగిన ఆ ఉద్యోగి రాయదుర్గం ప్రాంతంలో కూడా తన చక్రం తిప్పడానికి వెళ్లి టి వీరాపురంలో అక్రమాలకు తీరలేపినట్లు తెలుస్తోంది రైతులు తక్షణమే స్పందించి స్థానిక తహసిల్దార్ కార్యాలయం మరియు జిల్లాస్థాయి అధికార యంత్రాంగానికి ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది ఆ చిరుద్యోగి మడకశిర ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం ఆ ప్రాంతంలోని యాదవ సామాజిక వర్గంలో టిడిపికి చెందిన బలమైన ఓ నాయకుని అండదండలు కూడా పుష్కలంగానే ఉన్నట్లు అలాగే రాష్ట్ర స్థాయి కార్యాలయాలలో కూడా మంచి సంబంధాలు పెట్టుకుని ఈ అక్రమాలకు తెరలేపినట్లు తెలుస్తోంది..ఇలా అక్రమంగా సంపాదించిన సొమ్ముతోనే ఇటీవలనే ఖరీదైన కారును కూడా కొనుగోలు చేసినట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం రూపొందించిన మంచి పథకం అధికార యంత్రాంగం స్వార్థ తో నీరుగారిపోయిందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది స్థానిక అధికార యంత్రాంగం కొంతమంది పర్సెంటేజీల రూపంలో ప్రజాధనాన్ని పప్పు బెల్లంలా స్వాహా చేసి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల భారీ ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి సంబంధిత జిల్లా సాయి అధికారులు వాటర్ షెడ్ లో చోటు చేసుకున్న అక్రమాలపై లోతుగా విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయం వినిపిస్తోంది స్వాహా చేసిన ప్రజాధనాన్ని రికవరీ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ విషయమై స్థానిక ప్రాజెక్టు అధికారిని శ్రీవిద్యను వివరణ కోరగా ఈ విషయమై ఫిర్యాదులు వచ్చాయని సంబంధిత ఉద్యోగికి షోకాజ్ నోటీసులు జారీ చేశామని తన సమాధానం తరువాత తగిన విచారణ చేసి చర్యలు కు అధికారులకు తెలియజేస్తామని ఆమె పేర్కొన్నారు. ముందు ముందు మరిన్ని కథనాలతో ప్రభాతవార్త దినపత్రికలో వాటర్ షెడ్ పథకంలో సాగిన అక్రమాల తంతుపై కథనం రెండవ భాగం పాఠకులకు ముందు ఉంచే ప్రయత్నం చేస్తుంది.

సైడ్ బర్మ్ పారంపాండ్ లో కలిసిపోయిన దృశ్యం

కూటమి ప్రభుత్వంలో మహిళాభివృద్ధి కోసం 44.80 కోట్లు మంజూరు

- సంఘాల సభ్యులు డబ్బు చెల్లింపుల్లో అప్రమత్తంగా ఉండాలి - ఎమ్మెల్యే పరిటాల సునీత

మన డబ్బు-మన లెక్కలు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత, మండల కేంద్రంలో సంఘ సభ్యులతో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ఆత్మకూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం మహిళాభివృద్ధి కోసం 44.80 కోట్లు రూపాయలు మంజూరు చేసి సంఘ సభ్యులకు పంపిణీ చేశామని,మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలకు సంబంధించిన డబ్బుల చెల్లింపులో అప్రమత్తంగా ఉండాలని రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీత తెలియజేశారు.

సోమవారం మండల కేంద్రంలోని నిర్వహించిన మన డబ్బులు -మన లెక్కలు కార్యక్రమంలో పాల్గొన్నారు. మన డబ్బులు - మన లెక్కలు కార్యమంలో పాల్గొనడానికి విచ్చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు మండల మహిళా సంఘాల సభ్యులు,తెదేపా నాయకులు అక్కులప్ప,మూడి ండ ల్ల అదెప్ప,కందుల ఓబుళపతి,రాందాసులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు గజమాలతో స్వాగతం పలికారు.

మొదటగా జెండర్ రీసోర్స్ సెంటరును ఎమ్మెల్యే ప్రారంభించి తర్వాత మహిళ సంఘ సభ్యులుతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటికే పరిమితమైనా మహిళలు స్వయం ఉపాధి సాధించాలన్న ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వాక్రా సంఘాలను తీసుకొచ్చారని,మహిళా సంఘాలు రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలోనే అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు.బ్యాంక్‌లు షూరిటి లేకుండా రుణాలు ఇచ్చేది ఒక్క మహిళా సంఘాలకు మాత్రమేని తెలిపారు.మహిళా సంఘ సభ్యులు తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లిస్తున్న కొంత మంది యానిమేటర్లు అక్రమాలకు పాల్పడుతున్నారు.రూరల్ మండలంలో 50 లక్షలు,చెన్నేకొత్తపల్లి మండలంలో 32 లక్షలు రూపాయలు మేరా యానిమేటర్లు మహిళ సంఘాల సభ్యులను మోసం చేశారని,ఇలాంటి మోసాలను అరికట్టేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమాన్ని తీసుకొచ్చారని తెలియజేశారు.ప్రభుత్వం మన డబ్బులు,మన లెక్కలు సంబంధించి ఒక యాప్ తీసుకొచ్చిందని,దీని ద్వారా ఎంత రుణం తీసుకున్నాం,ఎంత చెల్లిస్తున్నాం,ఎంత చెల్లించాలనే వివరాలు ఎప్పటికప్పుడు తెలుకోవచ్చున్నారు.ఈ యాప్ ద్వారా మోసాలకు ఆస్కారం ఉండదన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చాక ఆత్మకూరు మండలంలోని మండల సమాఖ్యలో 956 సంఘాలు ఉన్నాయని,అందులో 8767 మంది సంఘ సభ్యులు ఉన్నారని అందులో బ్యాంక్ లింకేజీ ద్వారా 416 సంఘాలోని 4125 మంది సభ్యులకు 31 కోట్ల 50 లక్షలు,స్త్రీ నిధి ద్వారా 290 సంఘాలోని 752 మంది సభ్యులకు 7.21 కోట్లు,ఉన్నతి పథకం ద్వారా 49 సంఘాల 83 మంది సభ్యులకు 7 కోట్ల 30 లక్షలు,సీఐఎఫ్ ద్వారా 64 లక్షలు,స్త్రీ శక్తి ద్వారా 90 మంది సభ్యులకు కోటి రూపాయలు,ఇప్పటి వరకు 874 సంఘాల్లోని 5165 మంది సభ్యులకు 44 కోట్ల 80 లక్షలు రూపాయల రుణాలు మంజూరయ్యాయన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు తల్లికి వందనం,ఉచిత బస్సు ప్రయాణం,ఉచిత గ్యాస్ సిలెండర్లు వంటివి అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలియజేశారు.తెదేపా పాలనలోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని, ముఖ్యమంత్రి మహిళాభివృద్ధి కోసం అహర్నిల కృషి చేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మినరసింహ, తహశీల్దార్ లక్ష్మినాయక్,రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పోరేషన్ ఛైర్మెన్ నారాయణస్వామి,ఎంఎఐఎంఈ రాష్ట్ర డైరెక్టర్ వెంకటనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి,హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,యాలేరు సొసైటీ అధ్యక్షులు కృష్ణమోహన్ చౌదరి,మండల కన్వీనర్,రాప్తాడు నియోజకవర్గ వాల్మీకి సాధికారక కమిటీ అధ్యక్షుడు కందుల ఓబుళపతి,వెలుగు ఏసి సుభద్రమ్మ,ఎపియం పద్మావతి,మండల తెదేపా నాయకులు మందల అక్కులప్ప,మూడిండ ల్ల అద్దెప్ప,రాందాసు,పూల ఓబుళపతి,కొండా,పి.యాలేరు బూత్ కమిటీ సభ్యురాలు జయశీల,బాబా,మల్లన్న,సుధాకర్,ఆనంద్,రవీంద్రారెడ్డి, తదితర మండల తెదేపా నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

మేము ఖర్చుపెట్టిన నిధులు మాకు ఇవ్వండి

- ఎన్నిసార్లు మొరపెట్టుకున్న అధికారులు స్పందించరు

- ఆర్డీవో కార్యాలయం ముందు మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ ధర్నా ,ఆర్డీవోకువినతి

ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

ఆర్డీవో కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

పెనుకొండ ఫిబ్రవరి 9 (ప్రభాతవార్త)

మేము ఖర్చుపెట్టిన నిధులు మాకు ఇవ్వండి, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించడం లేదంటూ శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో వైసీపీ సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు ఆర్డీవో కార్యాలయం ముందు సోమవారం ధర్నా చేపట్టి ఆర్డీవో ఆనంద్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మాజీమంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ వైసీపీ సర్పంచులను టార్గెట్ చేస్తూ, సర్పంచులు ఖర్చుపెట్టిన నిధులను వారికి ఇవ్వకుండా అధికారులకు మంత్రి సవిత హుకుం జారీ చేశారని,మంత్రి సవిత తీరును ఆమె తీవ్రంగా ఖండించారు.మానిధులు మాకు ఇవ్వండి బాబోయ్ అంటూ ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం లేదని,ఎన్నడూ లేని విధంగా,సర్పంచుల నిధులను ఆపేయాలంటూ అధికారులకు మంత్రి సవిత ఆదేశాలు జారీ చేయడంపై మాజీ మంత్రి తీవ్రంగా మండిపడ్డారు. పంచాయితీల మౌలిక వసతుల కోసం అప్పులు చేసి, వడ్డీలకు తెచ్చి ఖర్చు చేసిన సొమ్మును, ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న స్పందించకపోవడంతో చాలా బాధాకరమన్నారు. అధికారులు సైతం మంత్రికి వత్తాసు పలుకుతున్నారని, నిధులు మంజూరు చేయకుండా పెండింగ్లో ఉంచిన అధికారులపై త్వరలో ప్రైవేట్ కేసు వేస్తామని హెచ్చరించారు.గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న సమయంలో నిధులు మంజూరు చేయకుండా మంత్రి సవిత అడ్డుకోవడం దుర్మార్గమని మాజీమంత్రి ఉషాశ్రీ చరణ్ మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల వైయస్సార్సీపి కన్వీనర్ గజేంద్ర, పెనుకొండ మండల మాజీ కన్వీనర్ నాగలూరు బాబు, పెనుకొండ పట్టణ కన్వీనర్ నరసింహులు, పెనుకొండ మండల వైస్ కన్వీనర్ చెన్నకేశవులు,మాజీ సింగల్ విండో చైర్ పర్సన్ ప్రకాష్ రెడ్డి, రోద్దం మండలం ఎంపీపీ నాగమ్మ తిమ్మయ్య, సి. నారాయణరెడ్డి,మావటూరు సర్పంచ్ నాగరాజు,నాగలూరు సర్పంచ్ సునందమ్మ,మునిమడుగు సర్పంచ్ అశ్వర్థ,గుటూరు ఎంపీటీసీ నిర్మల నారాయణస్వామి,శెట్టిపల్లి ఎంపీటీసీ శ్రీధర్ నాయక్, శెట్టిపల్లి సర్పంచ్ భర్త సాయిరాం నాయక్, చినమంతూరు రామచంద్రారెడ్డి, కొండంపల్లి గోపాల్ రెడ్డి, కొండంపల్లి భూమానాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రెండేళ్ల లోపు పిల్లల ఆరోగ్యం పై జాతీయ స్థాయి శిక్షణ

హిందూపురం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

శిక్షణ ఇస్తున్న డాక్టర్ కేశవులు

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి రెండేళ్ల వయసు లోపు ఉన్న పిల్లల సంపూర్ణ ఆరోగ్యం పై జాతీయ స్థాయి శిక్షణ కార్యక్రమం మహారాష్ట్ర లోని నాగపూర్ లో నిర్వహించారు. ఈనెల 2 నుంచి 8 వ తేదీ వరకు శిక్షణా కార్యక్రమము నిర్వహించినట్లు హిందూపురం ప్రభుత్వ జిల్లా వైద్య శాల విశ్రాంత మెడికల్ సూపరిండెంట్, బిపిఎన్ఐసంస్థ ట్రైనింగ్స్ నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ కేశవులు సోమవారం తెలిపారు. అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్)లో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యాభివృద్ధికి రెండు సంవత్సరం లోపు అందించవలసిన ఆహారం (మొదటి ఆరు నెలల వయస్సు వరకు కేవలం తల్లిపాలు, అటు పిమ్మట ఇంటిలో వండిన ఆహారం అదనంగా అందిస్తూ తల్లిపాలు రెండు సంవత్సరాల వయస్సు వరకు కొనసాగించుట) విషయాల పై డాక్టర్లకు శిక్షణ అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షకులుగా కేశవులతో పాటు ఉత్తరప్రదేశ్ గోరఖపూర్ నుంచి ప్రొఫెసర్ డా. కె.పి.కుష్వాహ, మధ్యప్రదేశ్ ఇండోర్ నుంచి ఉల్కా జమాల్, కల్పనా గజరే శిక్షకులుగా వ్యవహరించారు. ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ నుండి 21 మంది నవజాత శిశువైద్యులు, చిన్న పిల్లల వైద్యులు, యోగ థెరపి శిక్షకులు, నర్సింగ్ ఆఫీసర్స్ శిక్షణ పొందారు.

శిక్షణకు హాజరైన డాక్టర్లు

ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్వో వాటర్ ప్లాంట్ కోసం విరాళం

విరాళ మందు చేస్తున్న వినాయక సంఘం

రాయదుర్గం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్వో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటు కోసం స్థానిక వినాయక సర్కిల్ అసోసియేషన్ సభ్యులు విరాళమందే చేశారు ఈ మేరకు సోమవారం స్థానిక ఆసుపత్రిలో కమిటీ సమావేశం నందు కమిటీ సభ్యులకు ఒక లక్ష 70000 నగదు ఈ సందర్భంగా విరాళం దాతలు, ఆసుపత్రి కమిటీ సభ్యులు మాట్లాడుతూ రాయదుర్గం గౌరవ శాసనసభ్యులు, ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి చైర్పర్సన్ శ్రీ కాలువ శ్రీనివాసులు పిలుపుమేరకు రాయదుర్గం 100 పడకల ఏరియా ఆసుపత్రిలో పేద రోగుల సౌకర్యార్థం గంటకు 1000 లీటర్ల కెపాసిటీ కలిగిన ఆర్వో వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ఏర్పాటు కొరకు 1,70,000 విరాళం అందించడానికి సర్కిల్ వినాయక అసోసియేషన్ , హిందూ మహాసమ్మేళన సమితి సభ్యులు ముందుకు రావడం అభినందనీయం. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు అవసరమైన మొత్తాన్ని కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరిండెంట్ శ్రీమతి డ్రీ. జ్ఞానసుధ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు పోగునూలు కళ్యాణ్ చక్రవర్తి, కొండాపురం శ్రీనివాసులు, జయంతి సురేష్, శ్రీమతి సంపత్ కుమారి మరియు శ్రీవినాయక సర్కిల్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శి బీసా శ్రీనివాసులు మరియు కేరే వినాయక ఇతర సభ్యులు తాయి శేఖర్ కోదండ సత్యనారాయణ ఆర్ఎస్ఎస్ ప్రసాద్ మామిళ్ళ మల్లికార్జున రాజేష్ నాగరాజు రేకులకుంట సత్యనారాయణ పాల్గొన్నారు. రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రిని అందరి సహకారంతో జిల్లాలోని మెరుగైన వైద్య సేవలు అందించే ఆసుపత్రిగా తీర్చిదిద్దుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆసుపత్రి సూపరిండెంట్ జ్ఞానసుధ పిలుపునిచ్చారు.

పాత చట్టాన్ని అమలు చేయండి -సిపిఐ

గుమ్మఘట్ట ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

వినతిపత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

ఉపాధి హామీ పథకం పాత చట్టాన్ని అమలు చేయాలని సోమ వారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాయదుర్గం తాలూక కార్యదర్శి తిప్పేస్వామి ఎంపి డిఓ జయరాములు ఏపిఓ సూరేష్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధిహామీపథకంపై తీవ్రమైన దాడి మొదలైంది. యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి, విబిజిరామ్‌జి అనే కొత్తబిల్లును ఎటువంటి చర్చలులేకుండా పార్లమెంట్ ఉభయ సభల్లో మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగేది ఏమి ఉండదు. వేతనాలు పెరుగుదల, పని దినాల పెంపు సవ్యంగా లేకపోవడం, సగటు వేతనం 240 రూపాయలకి తగ్గించడం జరిగింది. చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తున్నది. అందువల్ల రాను రాను పని అనే గ్యారెంటీ అనేది తీసివేస్తారేమో అని అనుమానం కూడా ఉంది.గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90 శాతం నిధులు, రాష్ట్రాలు 10 శాతం నిధులు ఉపాధి హామీకి కేటాయించే విదంగా చట్టంలో రూపొందిస్తే, ప్రస్తుతం మోడీప్రభుత్వంరాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్రంనుండి 60శాతం రాష్ట్రాలు40శాతం భరించాలని, డబ్బులు రాష్ట్రాలు ఎంత జమచేస్తే దానికి తగ్గట్టు కేంద్రం వారి శాతాన్ని కేటాయిస్తారు. ఒకవేళ కేటాయించక పోతే కేంద్రం నుండి ఒక్క పైసా కూడా ఇవ్వరు. ఉపాధి కూలీలకు పని డిమాండ్‌చేసే హక్కుఉండదు. నిరుద్యోగభృతి కూడా ఉండ దు. ఉపాధి పనులు కూడా కేంద్రం నోటిపై చేసిన ప్రాంతాల్లో మాత్రమే పెట్టవలసి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం వేతనాలు కూడా ఇంతకు మునుపు వస్తున్న 260 రూపాయలు సగటు వేతనం కాకుండా, 240 రూపాయలు సగటున వచ్చే విధంగా కేంద్రం తగ్గించింది.తక్షణమే పేదలకు వలస కార్మికులకు జీవన ఉపాధి అయిన ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలకు సిద్ధమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు హనుమంతు నాగరాజు మల్లికార్జున దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల పల్లి సచివాలయం తనిఖీ నిర్వహించిన ఇంచార్జ్ ఈఓపిఆర్డి యోగేష్

బ్రహ్మసముద్రం ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని పిల్లల పల్లి గ్రామ సచివాలయం ను ఇంచార్జ్ ఈవోపీఆర్డి యోగేష్ తనికి నిర్వహించడం జరిగింది.రికా ర్డులు పరిశీలన అనంతరం పంచాయతీ కార్యదర్శి నందికి సూచిస్తూ గ్రామం నందు ఇంటిపన్నులు త్వరిత గతిన వసూలు చేయాలని.మరియు సమిత్వ సమగ్ర కుటుంబ సర్వేను సచివాల ఉద్యోగులతో చర్చించి త్వరిత గతిన సర్వేపూర్తి చేయించాలని సూచించారు.

రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

సార్వత్రిక సమ్మె జయప్రదంకు కదిలిరండి

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

డి.హిరెహాళ్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసేందుకు సిఐటియు అనుబంధ సంఘాల సభ్యులు కదిలి రావాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. సోమవారం డి.హిరెహాళ్ మండల కేంద్రంలో సిపిఎం నాయకులతో కలిసి ఆయన ఈనెల సెంటర్ ఆఫ్ స్టేట్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో ఈనెల 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన ఆటో, హమాలి కార్మికులతో కలిసి గోడపత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించే విధంగ అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధరల పెరుగుదల, నిరుద్యోగం, ప్రైవేటీకరణ, ఔట్‌సోర్సింగ్ విధానాల వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు, మున్సిపల్, సివిల్ సప్లై, భవన నిర్మాణ కార్మికులు, వెలుగు ఉద్యోగులు, మెప్మా ఆర్పీలు, జనరల్ హమాలీలు సహా అన్ని రంగాల కార్మికులు ఈ సమ్మెలో భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఎం మల్లికార్జున, హమాలి యూనియన్ ఉపాధ్యక్షులు లింగన్న, అమాలి సభ్యులు వన్నూరుస్వామి, లక్ష్మన్న, నాగరాజు, తమ్మయ్య, నాగేంద్ర, ఆటో సభ్యులు ఉల్లిగప్ప, రాముగోపాల, అంజి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి : ఏపిఎం ఆంజనేయులు

కనేకల్ ఫిబ్రవరి 09 ప్రభాత వార్త

మాట్లాడుతున్న ఏపిఎం ఆంజనేయులు

పొదుపు సంఘాల మహిళలు సక్రమంగా లోన్లు పొంది వాటిని అభివృద్ధి కోసం వినియోగించుకోవాలని పొదుపు సంఘాల మహిళలకు ఏపిఎం ఆంజనేయులు సూచించారు.మండలంలోని ప్రీతి మండల సమాఖ్యలో 7 తేదీ మరియు 9వ తేదీ రెండు రోజులు సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులకు ట్రైనింగ్ ఇచ్చారు. ఈ ట్రైనింగ్లో స్త్రీనిధి ద్వారా లోన్ 40 వేల రూపాయలు పొందిన సభ్యురాళ్లకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఎంటర్ప్రైజెస్ లబ్ధిదారులకు కూడా శిక్షణ కార్యక్రమం కొనసాగించడం జరిగింది. మండల సమాఖ్యలో రెండు రోజులు పాల్గొన్న లబ్ధిదారులకు సీడ్ క్యాపిటల్ లోన్ తోపాటు అదనంగా మరికొంత లోను 75 వేల రూపాయలు లేదా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 35 సబ్సిడీతో కొనసాగుతున్న పథకాలను ఏపీఎం మహిళా సంఘాల సభ్యులకు వివరించారు. ఈ ట్రైనింగ్లో మండలంలోని అన్ని గ్రామాల నుండి సభ్యులు పాల్గొన్నారు.సక్రమంగా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న లబ్ధిదారులకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని లోన్ పొందిన వెంటనే సద్వినియోగం చేసుకుని ఆదాయాన్ని అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఇందులో డిఆర్పీ, సి ఆర్ పి పాల్గొని పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది గోవిందు తిమ్మారెడ్డి హున్నూరుస్వామి తిప్పేస్వామి చంద్రశేఖర్ ఎర్రిస్వామిలు .మండల సమాఖ్య అధ్యక్షురాలు వనజమ్మ కార్యదర్శి నూర్జహా తదితరులు పాల్గొన్నారు.

కనేకల్ మండలంలో దొంగల గుట్టురట్టు..

ఇద్దరు మైనర్ బాలురు అదుపులోకి

కనేకల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :

కనేకల్ మండలం పూలచెర్ల గ్రామంలో ఇటీవల చోటు చేసుకున్న వరుస దొంగతనాల కేసును కనేకల్ పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలకు పాల్పడిన ఇద్దరు మైనర్ బాలురులను పోలీసులు పట్టుకున్నారు. పూలచెర్ల గ్రామానికి చెందిన చాకలి రామన్న ఇంటిలో 5 గ్రాముల బంగారు ఉంగరం, రూ.1,000 నగదు, అలాగే అదే గ్రామానికి చెందిన బెస్త వన్నూరుస్వామి ఇంటిలో నుంచి రూ.10,000 నగదు దొంగతనానికి గురయ్యాయి. అదేవిధంగా గ్రామ శివార్లలో ఉన్న జెడ్ పి హెచ్ పాఠశాలలో నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన మోటార్‌ను కూడా దొంగలు అపహరించినట్లు బాధితులు కనేకల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఫ్రి. నెం.11/2026 u/s 305(a) తీవిళీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా, ఫిబ్రవరి 9 ఉదయం కనేకల్ ఎస్ఐకి అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసు సిబ్బందితో కలిసి పూలచెర్ల గ్రామ శివారులోని బళ్లారి–కళ్యాణదుర్గం రహదారిపై తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో ఇద్దరు మైనర్ బాలురు రెండు పాలిథిన్ సంచులతో అనుమానాస్పదంగా కనిపించగా, పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించారు.వెంటనే అప్రమత్తమైన కనేకల్ ఎస్సై మరియు సిబ్బంది వారిని పట్టుకుని విచారించారు. పూలచెర్ల గ్రామంలోని ఇళ్లలో, పాఠశాల ప్రాంగణంలో దొంగతనాలకు పాల్పడినట్లు, గతంలో కనేకల్ మండలం నల్లంపల్లి గ్రామ శివారులోని ఒక ఇంటి కాంపౌండ్‌లో ఉన్న మోటార్‌ను కూడా దొంగిలించినట్లు వారు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.వారి వద్ద నుంచి5 గ్రాముల బంగారు ఉంగరం,రూ.11,000 నగదు,రెండు మోటార్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.నేరం ఒప్పుకున్న ఇద్దరు మైనర్ బాలురులను మధ్యవర్తుల సమక్షంలో అదుపులోకి తీసుకుని, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు కనేకల్ ఎస్సై నాగ మధు మరియు పోలీసులు తెలిపారు.

రూ.70 లక్షలతో కుర్లపల్లి రహదారికి భూమిపూజ

లేపాక్షి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రహదారి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం

లేపాక్షి మండల పరిధిలోని కుర్లపల్లి, గనిబిపల్లి గ్రామాల మధ్యన రహదారి నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే పిఏ బాలాజీ, తెలుగుదేశం మండల కన్వీనర్ అభిలాష్, టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, టిడిపి అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్, ఎస్సి కమిషన్ సభ్యురాలు రామాంజనమ్మ భూమిపూజ చేశారు. పలు సంవత్సరాలుగా ఈ రహదారి గుంతల మయంగా ఉండేది. నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా దాదాపు 70 లక్షల వ్యయంతో రహదారి నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గ అభివృద్ధికి నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే కుర్లపల్లి, గనిబిపల్లి రహదారి నిర్మాణ పనులను చేపట్టడం జరిగిందన్నారు. గతంలో లేపాక్షి ప్రధాన రహదారి నుండి గనిబిపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ఆంజనేయులు, గనిబిపల్లి శివశంకర్, గోవిందు, కొండూరు ప్రభాకర్‌రెడ్డి, షేక్షావలి, ఎన్.బి.కె మూర్తి, నరసింహమూర్తి, గంగిరెడ్డి, విశ్వనాథ్, గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అనధికార ప్రథమ చికిత్స కేంద్రం సీజ్

-మూడు రోజుల్లో అనుమతులు తీసుకోవాలని షోకాజ్ నోటీస్

-లేనిపక్షంలో శాశ్వతంగా ఫస్ట్ ఎయిడ్ కేంద్రం క్లోజ్

లేపాక్షి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఆర్ఎంపి క్లినిక్‌లపై దాడులు నిర్వహిస్తున్న అధికారులు

మండల కేంద్రమైన లేపాక్షిలో పిహెచ్‌సి వైద్యాధికారులు వెంకటచిరంజీవి, రాజకుమార్, మండల తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, ఎస్ఐ నరేంద్రలు సోమవారం లేపాక్షిలోని ఫస్ట్ ఎయిడ్ కేంద్రంపై ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి దగ్గర ఉన్న సర్టిఫికెట్లను పరిశీలించారు. సత్యసాయి జిల్లా డిఎంహెచ్ఓ నుండి ఎలాంటి అనుమతులు లేకపోవడంతో కేంద్రాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎంపి దగ్గర ఉన్న మందులను, పలు పరీక్షలకు సంబంధించిన కిట్లను పరిశీలించారు. ఓ ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లో నిర్వహించే వైద్య పరీక్షలకు సంబంధించిన పరికరాలు ఉండడంతో అధికారులు విస్తు పోయారు. మూడు రోజులలోపు డిఎంఅండ్‌హెచ్ఓ నుండి ఆర్ఎంపికి సంబంధించిన అనుమతులు తీసుకోకపోతే శాశ్వతంగా ఫస్ట్ ఎయిడ్ కేంద్రాన్ని ముసివేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు. ఫస్ట్ ఎయిడ్ కేంద్రంలో ఉన్న మంచము పరుపును చూసి ఇక్కడ ఏ ఏ పరీక్షలు నిర్వహిస్తారని ఆర్ఎంపిని అధికారులు నిలదీశారు. దీంతో ఆర్ఎంపి నారాయణస్వామి తాను రాత్రిసమయాల్లో ఇక్కడే ఉంటానని అధికారులకు తెలిపారు. మండల కేంద్రంలో ఆరు ప్రథమ చికిత్స కేంద్రాలు ఉన్నాయి. నారాయణస్వామి ప్రథమ చికిత్స కేంద్రంపై అధికారులు దాడులు నిర్వహించడంతో మిగిలిన వారు తమ ప్రథమ చికిత్స కేంద్రాలను మూసివేసి పరారయ్యారు. ఎట్టి పరిస్థితుల్లోను రెండు రోజుల్లోపు అన్ని ప్రథమ చికిత్స కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచడం జరుగుతుందని అధికారులు తెలిపారు.

లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలి - సిఐటియు, వ్యకాస

కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను వెంటనే విరమించుకోవాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ను ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం చిలమత్తూరు మండల పరిధిలోని కోడూరు టెక్స్ట్ పోర్ట్ సిండికేట్ గార్మెంట్స్‌లో కార్మికులకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ కార్మికుల జీతాలు పెంచాలని, పని గంటలను నియంత్రించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పెడబల్లి బాబా, సిఐటియు మండల నాయకులు రామచంద్ర, నారాయణప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు స్వర్ణలత, ముత్యాలప్ప, నంజుండప్ప, లక్ష్మినారాయణ, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

గర్భవతుల సౌకర్యార్థం ఐరన్ గ్రిల్ ఏర్పాటు

గుత్తి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఆసుపత్రిలో ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేసిన దృశ్యం

గుత్తి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో గర్భవతులు, చిన్నారుల సౌకర్యార్థం దాత శ్రీరాములు 15 వేల రూపాయల తన సొంత ఖర్చుతో ల్యాబ్ ఎదురుగా ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయించారు. ఆయన భార్య లక్ష్మీదేవి, కుమారుడు శ్రీనివాసులు జ్ఞాపకార్థం ఐరన్ గ్రిల్ ఏర్పాటు చేయించినట్లు దాత తెలిపారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతి శుక్రవారం గర్భవతులు వైద్యపరీక్షల నిమిత్తం వస్తారని, ఆ సమయంలో వారితో పాటు ఉన్న చిన్నారులు గాయాలు పాలు కాకుండా ఈ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. స్వచ్ఛందంగా దాతలు ముందుకు వచ్చి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మోడే విధానాలు మారకపోతే గద్దె దించాల్సిందే..!!

-ఏపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్

గుంతకల్లు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ప్రధాని మోడీ విధానాలు మారకపోతే గద్దె దించాల్సిందేనని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ముందు నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆవుల శేఖర్ మాట్లాడుతూ దేశంలోని బీజేపీ, ఆర్ఎస్ఎస్ దేశానికి ప్రమాదమన్నారు. గ్రామీణ కష్టజీవుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. గత 20 ఏళ్లుగా పేద ప్రజలకు అండగా ఉన్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టాన్ని నీరుగార్చేలా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. చిన్న, సన్నకారు రైతులు, చేతివృత్తిదారులు వలసలు వెళ్లకుండా ఉపాధి హామీ పథకంద్వారా లబ్ధిపొందేవారన్నారు. అయితే ప్రభుత్వం తెచ్చిన నూతన విధానాల వల్ల నిరుపేద కూలీలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గత 12 ఏళ్లుగా రాష్ట్రంలో ఎక్కడ కూడా 100 రోజుల పనిదినాలు కల్పించిన పాపాన పోలేదన్నారు. సక్రమంగా నిధులు కేటాయించకపోవడంతో ఉపాధిహామీ పథకం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నూతన చట్టం బాగుందని చెప్పడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి కొత్తగా తెచ్చిన జి రాంజీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, తెలంగాణ రాష్ట్రాల మాదిరిగా ఇక్కడ కూడా కొత్త చట్టాన్ని వ్యతిరేకించాలని కోరారు. అనంతరం ఎంపీడీఓ దేవదాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరభద్రస్వామి, మండల కార్యదర్శి రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, నాయకులు మురళి, సయ్యద్‌బాషా, పుల్లయ్య, గౌస్, గురుస్వామి, శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆవుల శేఖర్

చంద్రమౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయండి

- టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులును ఆహ్వానించిన మఠం ఏసీ

ఉరవకొండ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులును సన్మానించి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందిస్తున్న దృశ్యం

ఈనెల 21వ తేదీ నుండి 28 వరకు జరుగనున్న చంద్ర మౌళీశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులును ఉరవకొండ గవిమఠ సంస్థానం సహాయ కమీషనర్, మేనేజర్ గంజి మల్లికార్జున ప్రసాద్ ఆహ్వానించారు. సోమవారం జిల్లా కేంద్రం అనంతపురం లోని రామ్‌నగర్‌లోగల ఆయన నివాసగృహంలో మర్యాదపూర్వకంగా కలసు కొని షాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా పయ్యావుల శ్రీనివాసులుకు మఠం సహాయ కమీషనర్ గంజి మల్లికార్జున ప్రసాద్ బ్రహ్మోత్సవాలకు చేపడుతున్న ఏర్పాట్ల గురించి వివరించగా ఆయన వారికి పలు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మఠం కార్యాలయ సిబ్బంది నారాయణస్వామి, గోపినాథ్, అర్చకులు విరుపాక్షిస్వామి తదితరులు ఉన్నారు.

బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులుకు వివరిస్తున్న గవిమఠం ఏసీ జి.మల్లికార్జున

జూడోలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ సాధించిన షేక్షానుపల్లి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులు

- పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు కె.స్వర్ణలత, ఫిజికల్ డైరెక్టర్ ఎ.హలీమా - అభినందించిన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్

ఉరవకొండ, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

జిల్లా స్థాయి జూడో లీగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో హెచ్ఎం కె.స్వర్ణలత, పీడీ ఎ.హలీమా

జిల్లాస్థాయి జూడో లీగ్ పోటీల్లో ఉరవకొండ మండల పరిధిలోని షేక్షానుపల్లి జిల్లా

మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తోంది

- సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి

వినతిపత్రం అందచేస్తున్న నాయకులు

పెద్దవడుగూరు, ఫిబ్రవరి 8 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తోందని సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి పేర్కొన్నారు. సిపిఐ, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం, ఏపి మహిళా సమైక్య పిలుపు మేరకు పెద్దవడుగూరు మండల తహశీల్దార్ కార్యాలయం ముందు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్దవడుగూరు సిపిఐ మండలకార్యదర్శి వెంకటరాముడుయాదవ్ మాట్లాడుతూ గ్రామీణ కష్టజీవుల జీవనానికి ఎంతో ఉపయోగపడే మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ గ్యారంటీ పథకాన్ని నీరుగార్చాలని ఉద్దేశంతో మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారాలు వేసే విధంగా ఈ పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. దీన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తే ఈ కొత్త పథకంలో 60 శాతం మాత్రమే ఇవ్వడం జరుగుతుందని ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 40 శాతం నిధులు వెచ్చించాలని ఈ చట్టం రూపకల్పన చేయడమైందన్నారు. దీనివల్ల ఉపాధి పథకం అనేది పేదలకు కేంద్ర విధానాల వల్ల భారీ నష్టం కలుగుతుందన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అవన్నీ అటకెక్కాయన్నారు. కూలీలకు 200 రోజులు పని దినాలను పెంచాలని, కూలి 700 రూపాయలు ఇవ్వాలి, పని ప్రదేశాల్లో చనిపోయిన వ్యక్తి కుటుంబానికి 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో ఏఐటియుసి మండల కార్యదర్శి హుసేన్‌పీరా, రంగనాయకులు, సుధాకరగౌడు, నాగేంద్ర, రామయ్య, శ్రీనివాసరెడ్డి, నాగరాజు, నారాయణస్వామి, మల్లికార్జున, సుంకన్న, ఓబిరెడ్డి, వేంకటేష్, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

పంచముఖ కవచాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం పంచముఖ కవచాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మాఘమాసం పురస్కరించుకుని ఉదయం ఆలయ అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మలు స్వామివారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పూలమాలలతో పాటు పంచముఖ కవచంతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చంద్రమోహన్‌నాయుడు, కమిటీ సభ్యులు చవ్వా రంగనాథరెడ్డి, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయ ఘటనపై నిరసన

నిరసన తెలుపుతున్న విశ్వహిందూ పరిషత్ బజరంగ్ నాయకులు.

బళ్లారి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

నాగలకెరె ప్రాంతంలోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో మాంసం విసిరిన ఘటనను ఖండిస్తూ సోమవారం విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బళ్లారిలో నిరసన నిర్వహించారు. దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని అన్ని ఆలయాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని నిరసనకారులు డిమాండ్ చేస్తూ అదనపు జిల్లా కలెక్టర్ మహ్మద్ జుబేర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ వెంకటరమణ, విశ్వ హిందూ పరిషత్ నగర అధ్యక్షుడు అశోక్ చౌహాన్, జిల్లా కార్యదర్శి చానాళ విష్ణువర్ధన్ రెడ్డి, బజరంగ్ దళ్ జిల్లా సంయోజకుడు వినోద్, జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ పూరోహిత్, జిల్లా సహ కార్యదర్శి శంకర్ రావు, బళ్లారి విభాగ కార్యదర్శి కె. అశోక్ పాల్గొన్నారు.

23న శ్రీలక్ష్మీనరసింహస్వామి కళ్యాణోత్సవం

కమీషనర్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

గుత్తి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని కోట ప్రాంతంలో వెలసిన పురాతన శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ఈ నెల 23న స్వామివారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అంజి, విజయ్, నరసింహ తెలిపారు. ఈ మేరకు సోమవారం వారు మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియాకు ఆహ్వాన పత్రిక అంద చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ కమిటీ తరఫున భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నామని, అదేవిధంగా మున్సిపల్ యంత్రాంగం భక్తుల సౌకర్యార్థం తగు ఏర్పాట్లు చేయాలని వారు కమీషనర్‌ను కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమీషనర్ తగు ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు.

సువర్ణ బళ్లారికి అభివృద్ధి ముంగిట

ఎమ్మెల్యే నారా భరత రెడ్డి.

బళ్లారి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

బళ్లారి నగరంలోని 8వ వార్డు భారత్ పెట్రోల్ బంక్ ఆంధ్రాలో పరిధిలో రూ.34.52 కోట్ల వ్యయంతో కళ్యాణదుర్గం సీసీ రోడ్ నిర్మాణ పనులకు సోమవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు రామాంజనేయ, మాజీ మేయర్లు ఎం. రాజేశ్వరి, ముల్లంగి నందీశ్, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యులు బీఆర్ఎల్ సీనా, మించు సీనా, ఉమాదేవి శివరాజ్, నూర్ మొహమ్మద్, ఎం. ప్రభంజన్‌కుమార్, నాజు, ఆసిఫ్, రాజశేఖర్, జబ్బార్ పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ నాయకులువెంకటేష్ హెగ్డే, కల్లుకంభ పంపాపతి, ఎల్. మారెన్న, అయాజ్ అహ్మద్, మొహమ్మద్ భాయ్, పి. జగన్నాథ్, ముండ్లూరు విజయ్, హున్నప్ప, హగరి గోవింద, వీరేంద్ర, సోము, విష్ణు బోయపాటి, పద్మా, బి.ఎం. పాటిల్, సమీర్, అర్షద్ తదితరులు హాజరయ్యారు.

రాష్ట్రస్థాయి లిప్ త్రోబాల్ పోటీల్లో అనంతపురం జట్టు విజేత

- ఉత్కంఠ భరితంగా సాగిన మహిళా ఉపాధ్యాయుల త్రో బాల్ పోటీలు
- ఫైనల్స్‌లో ఏలూరు జట్టు పై అనంత జట్టు గెలుపు

కప్పు అందుకుంటున్న అనంతపురం జట్టు

అనంతపురం, ఫిబ్రవరి 9, (ప్రభాతవార్త బ్యూరో)

రాష్ట్రస్థాయిలో లిప్ త్రో బాల్ ఆట లో మహిళా టీచర్ల వివిధ జిల్లాల జట్ల కు ఆదివారం ,సోమవారం రోజుల్లో సెమీఫైనల్స్, ఫైనాన్స్ పోటీలు గుంటూరు జిల్లా మంగళగిరిలోని డాక్టర్స్ క్రికెట్ అకాడమీ మైదానంలో ఉత్కంఠ భరితంగా సాగాయి . లిప్ త్రోబాల్ పోటీల్లో ఫైనల్స్ కు అనంతపురం, ఏలూరు జట్లు వచ్చాయి. ఫైనల్స్ లో మొదటి మ్యాచ్ లో అనంతపురం జట్టు కు 25 పాయింట్స్,ఏలూరు జట్టుకు 21 పాయింట్స్ రావటం తో అనంతపురం గెలిచింది. రెండవ మ్యాచ్ లో అనంతపురం కు 17 పాయింట్స్, ఏలూరు కు పాయింట్స్ 22 రావటం తో ఏలూరు గెలిచినట్లు అయ్యింది. చివరకి 15 పాయింట్స్ కి రెండు జట్ల మధ్య ఫైనల్ పోటీ ఉత్కంఠ భరితంగా సాగింది. ఈ ఫైనల్ పోటీ లో ఏలూరు జట్టుపై 5 పాయింట్స్ తేడా తో అనంతపురం మహిళా టీచర్స్ జట్టు విజయం సాధించి కప్ గెలుచుకుంది.అనంతపురం జట్టు గెలవటం పట్ల పలువురు విద్యాశాఖ అధికారులు,ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.వివరాల్లోకి వెళితే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన లిప్ త్రోబల్ టోర్నమెంట్ ని మంగళగిరి డాక్టర్స్ క్రికెట్ అకాడమీలో జరిగాయి.. వివిధ జిల్లాల్లో డివిజన్ స్థాయి పోటీలు పూర్తయిన తర్వా తఈ టోర్నమెంట్లో భాగంగా మొదట అనంతపురం జిల్లా అనకాపల్లి తో ఫస్ట్ త్రో బాల్ మ్యాచ్ గెలవగా సెకండ్ క్వార్టర్ ఫైనల్స్ లో చిత్తూరు జిల్లాతో అనంతపురం గెలవడం జరిగింది. తర్వాత సెమీ ఫైనల్ అల్లూరి సీతారామరాజు జిల్లాతో గెలిచి ఫైనల్ కి అనంతపురం జిల్లా చేరుకుంది ఫైనల్ మ్యాచ్లో ఏలూరు జిల్లాతో పోటీపడి అనంతపూర్ జిల్లా విజయం సాధించింది. అనంతపురం జిల్లా లీఫ్ త్రో బాల్ జట్టు కెప్టెన్ కే లక్ష్మి దేవి, (జడ్పీహెచ్ఎస్ ,పోలికి) , బి. ఇందుమతి(జడ్.పి.హెచ్.ఎస్, పాల్తూరు), ఎస్ నాగమ్మ (జడ్పీహెచ్ఎస్ చీకలగురికి), జీ ప్రమీల (ఏపీ మోడల్ స్కూల్ విడపనకల్లు), ఎ ఎస్ సరస్వతి బాయ్ , సి .లక్ష్మీదేవి (పొట్టి శ్రీరాములు, అనంతపురం మున్సిపల్ హైస్కూల్), కోనా వరలక్ష్మి (12వ వార్డ్ మున్సిపల్ స్కూల్, అనంతపురం),వి సునీత (ఎంపీపీ ఎస్ ఓబులాపురం) హెచ్ సునీత(ఎంపీపీ ఎస్ డి హీరే హాల్). ఏ .జ్యోతి (జడ్.పి.హెచ్.ఎస్ హంచన్ హాల్). కోచ్ శకుంతల,స్కూల్ గేమ్ ఫెడరేషన్ తరుపున శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

గుంతకల్లు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

భర్త వేధింపులు తాళలేక ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వన్ టౌన్ సిఐ మనోహర్ తెలిపిన వివరాల మేరకు స్థానిక భాగ్యనగర్ దండుమిట్ట ప్రాంతానికి చెందిన షేక్ భాను కుమార్తె షేక్ రుక్సార్ అనంతపురం పట్టణం కేకే నగర్‌కు చెందిన సయ్యద్‌షాహీర్ ప్రేమించి వివాహం చేసుకున్నారు. కొన్ని రోజులు అక్కడే కాపురం ఉండేవారు. ఏడాది క్రితం స్థానిక భాగ్యనగర్‌లో అద్దె ఇంట్లో కాపురం ఉంటున్నారు. అయితే గత కొన్ని రోజుల నుండి షాహిర్ చెడు వ్యసనాలకు బానిసై భార్య పిల్లల బాగోగులు పట్టించుకునేవాడు కాదు. అర్ధరాత్రి మద్యం సేవించి వచ్చి నువ్వంటే నాకు ఇష్టం లేదు, ఎక్కడికైనా వెళ్లి చచ్చిపో, చచ్చిపోతే రెండో వివాహం చేసుకుంటానని వేధించసాగాడు. తీవ్ర మనస్తాపం చెందిన రుక్సార్ ఆదివారం రాత్రి ఇంటిలో ఉన్న ఫ్యానుకు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి షేక్ భాను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడిన రుక్సార్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి

వినతిపత్రం అందచేస్తున్న సిపిఐ నాయకులు

తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాని సిపిఐ నాయకులు సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పేరు మార్చి వి బి జి రామ్ జి కొత్త బిల్లును తీసుకొచ్చిందన్నారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ పాత చట్టాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి పేదల నోట్లో మట్టి కొట్టాలని మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందన్నారు. యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి వి జి రామ్ జి అనే కొత్త బిల్లును ఎటువంటి చర్యలు లేకుండా పార్లమెంటు ఉభయసభలో ముజువాని ఓట్లతో ఆమోదించిందన్నారు. ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు జరిగేది ఏమి ఉండదన్నారు. వేతనాలు పెరుగుదల పని దినాలు పెంపు సవ్యంగా లేకపోవడం సగం వేతనం 240 రూపాయలకు తగ్గించడం జరిగిందన్నారు. రాష్ట్రాల మీద భారం మోపేవిధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్రం నుండి 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలని, డబ్బులు రాష్ట్రాలు ఎంత జమ చేస్తే దానికి తగ్గట్లు కేంద్రం వారి శాతానికి కేటాయిస్తారని, ఒకవేళ కేటాయించకపోతే కేంద్రం నుండి ఒక పైసా కూడా ఇవ్వరన్నారు. దీంతో ఉపాధి కూలీలు నష్టపోతారన్నారు. కావునా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాని డిమాండ్ చేస్తూ సిఎస్‌డిటి మల్లేష్‌ప్రసాద్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్, సిపిఐ మండల కార్యదర్శి నాగరంగయ్య, పట్టణ సహాయ కార్యదర్శులు నాగేంద్ర, శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు నారాయణరెడ్డి, అబ్రహం, మహిళా నాయకులు లక్ష్మీదేవి, సాలమ్మ, దస్తగిరమ్మ, సునీల్, పాల్గొన్నారు.

2030 నాటికి బాల్య వివాహాలు లేని భారత దేశమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యం

జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభిస్తున్న ఆర్డిఓ వివిఎస్ శర్మ

కదిరి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

2030 సంవత్సరం నాటికి బాల్య వివాహాలు లేని భారత దేశాన్ని నిర్మించాలన్నదే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని కదిరి ఆర్డిఓ వివిఎస్ శర్మ పేర్కొన్నారు. సోమవారం సమతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై విస్తృతంగా అవగాహన కల్పించడానికి రూపొందించిన బాల్య వివాహ విముక్తి ప్రచార రథాన్ని ఆర్డిఓ వివిఎస్ శర్మ, డిఎస్పీ శివనారాయణస్వామి, సిడిపిఓ రాధికాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ.. బాలికలు అభివృద్ధి చెందడానికి విద్య, వైద్య వసతులు కల్పిస్తూ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా బాల్య వివాహాలు ఇంకా జరుగుతుండటం బాదాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం 2030 నాటికి బాల్య వివాహాలు లేని భారతదేశాన్ని చేయాలన్న ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించిందని, ఈ లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రతి బాల్య వివాహాన్ని మనం అడ్డుకోవాల్సి ఉందన్నారు. అలాగే తల్లిదండ్రులలో, ప్రజలలో, విద్యావేత్తలలో స్పష్టమైన అవగాహన కల్పించాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీనివాసనాయుడు మాట్లాడుతూ.. ప్రచార రథం ద్వారా పురోహితులకు, మౌలానాలకు, ఖాజీలకు, చర్చీ పాస్టర్లకు, పెళ్లిళ్లకు క్యాటరింగ్ చేసేవారికి, డ్వాక్రా సంఘాల సభ్యులకు, గ్రామస్థాయిలో పని చేసే ప్రభుత్వ ఉద్యోగులకు, సినిమా థియేటర్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్ల వద్ద బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు, వివాహాల నిషేధ చట్టం -2006 ప్రకారం విధించే శిక్షల గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సోషల్ వర్కర్ కలావతి పాల్గొన్నారు.

దొంగ పాస్ ఫోటోలు తయారు చేసే ముఠాపై చర్యలు తీసుకోండి

డిఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న హ్యూమన్ రైట్స్ సభ్యులు

కదిరి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

కదిరి సబ్ డివిజన్ పరిధిలో దొంగ పాస్ ఫోటోలు తయారు చేసే ముఠాపై చర్యలు తీసుకోవాలని అభ్యుదయ హ్యూమన్‌రైట్స్ అవేర్‌నెస్ ఫోరం చైర్మన్ రామాంజినమ్మ, సోమవారం కదిరి డిఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ గుంటూరుకు చెందిన ఓ మహిళకు కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండలంలో ఆధార్, పాన్‌కార్డుల చిరు నామా మార్చి నల్లచెరువు మహిళగా పాస్ పోర్టు మంజూరు చేశారన్నారు. ఇలా ఎన్నో దొంగ పాస్‌ఫోటోలు తయారు చేసి అమాయకులను మోసం చేస్తున్నారని ఇలాంటి ముఠాపై కఠిన చర్యలు తీసుకోవాలని డిఎస్పీకి తెలిపారు. విషయంపై డిఎస్పీ స్పందించి పూర్తిస్థాయిలో విచారించి కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఘనంగా ఫాదర్ ఎం దేవదాస్ 66వ జ్ఞాపకార్థ కూడిక

సమావేశంలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ కొడాలి విజయ్ కుమార్

అనంతపురం రూరల్, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త :

బైబిల్,మిషన్,వ్యవస్థాపకులు ఫాదర్ ముంగమూరు దేవదాసు అయ్యగారి 66వ జ్ఞాపకార్థ కూడికను జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.డిస్టిక్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 68వ సర్వసభ్య సమావేశమును పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో సోమవారము బైబిలు మిషను చర్చ్, సంతగురు రవిదాసు కాలనీ టీవీ టవర్ సమీపంలో నిర్వహించారు. ఈ సమావేశంను అసోసియేషన్ పాస్టర్. చార్లెస్ నాయక్ ప్రార్థనతో ప్రారంభించి దైవ సేవకులు పాటలు పాడి దేవుని స్తుతించారు.

పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆరాధన జరిగించారు. ముఖ్య ప్రసంగీకులు ప్రొఫెసర్. కొడాలి విజయ్ కుమార్ ఆంధ్ర ప్రదేశ్ క్రైస్తవప్రభుత్వప్రతినిధిదేవుని పరిచర్య కొరకు ఎన్ను కొనబడిన వారు దేవుడు చెప్పిన స్థలమునకు వెళ్లి సేవ చేస్తారు కానీస్వకీయమైనఆలోచనలతో సేవ చేయువారు తమకు అనుకూలమైన స్థలములో, స్థితిలో పరిచర్య చేయుట వలనదేవునివాక్యానుసారముగా పిలువబడిన వారిని వారిపిలుపు నుండి తప్పింపబడుటకు సాధనాలుగా వాడబడతారు, వారివలనవాక్యానుసారముగా జీవించుచున్నవారు మరల్చ బడతారు, దేవుని రాజ్యమునకు వారు హానికారులుగా ఉంటారు. వారు పరిస్థితులను వారికి అనుకూలముగామార్చుకుంటారు. న్యాయాధిపతుల గ్రంథమునుండిమీకాను,యవ్వనస్తుడైనలేవీయుడునుఉదహరించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు, బైబిలు మిషను ఏ ఓ మాట్లాడుతూ ఫాదర్ ఎం దేవదాస్ అయ్యగారి గూర్చిన సేవా పరిచర్య విషయములు సభకు తెలియజేశారు.

ఈ సందర్భంగా బైబిల్ మిషన్ నాయ కులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అసోసియేషన్ సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. శాంత వర్ధన్, పాస్టర్ లాబాన్, పాస్టర్ విజయ్ సింహ, గౌరవ సలహాదారులు పాస్టర్ జీవ ప్రకాష్ ,పాస్టర్ శ్యాంసన్ నాయక్ ,పాస్టర్ చెల్లా కిషోర్, పాస్టర్ వై పి బాబు మరియు లోకేష్ అభిమాన సంఘం జాతీయ అధ్యక్షులు బ్రదర్ ఆనంద్,రెడ్డిపాల్గొన్నారు

పాస్టర్ తిమోతి ఒంటిమిట్ట కళ్యాణ్ దుర్గం చర్చి నిర్మాణం నిమిత్తము ఆర్థిక సహాయము మొత్తము రూ.15,000, రూ.10,000, అసోసియేషన్ మరియు గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు, రూ. 5,000, ప్రొఫెసర్. కొడాలి విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. పాస్టర్ వై పి బాబు, ప్రార్థించగా, రెవరెండ్ దైవ రత్నం ఆశీర్వాద ప్రార్థన జరిగించారు. అనంతరం గౌరవ అతిథులను మూమెంటో శాలువాతో సత్కరించారు. ప్రేమ విందుతో కార్యక్రమము ముగించబడినది.

అనారోగ్యంతో బాధపడుతున్న సీనియర్ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

కృష్ణారెడ్డిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

తనకల్లు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

తనకల్లు మండలం గందోడివారిపల్లికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు చారుపల్లి కృష్ణారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సోమవారం గ్రామానికి చేరుకుని చారుపల్లి కృష్ణారెడ్డి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఆయనకు అందుతున్న వైద్య చికిత్స వివరాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. కృష్ణారెడ్డి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కృష్ణారెడ్డికి అవసరమైన మెరుగైన వైద్యం అందించడంలో ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ బేగం శంకర్‌నాయుడు, రాజారెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, తెలుగుయువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఎస్పి

రికార్డులను పరిశీలిస్తున్న డీఎస్పీ శివ నారాయణస్వామి

తలుపుల, ఫిబ్రవరి 09, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సోమవారం కదిరి డి.ఎస్.పి శివ నారాయణస్వామి తనిఖీ చేశారు. తదనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్ఐ చెన్నయ్యకు తగు సూచనలు సలహాలు తెలియజేశారు. మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సకాలంలో స్పందించి పరిష్కరించాలని సూచించారు.

స్కూల్ భవనం నుండి కిందపడి వ్యక్తి గాయాలు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సాంబ

నల్లచెరువు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త

మండలం పరిధిలోని చెవిటి వారి పల్లి గ్రామం లోని మండల పరిషత్ స్కూల్ భవనం నుంచి కిందపడి వ్యక్తి గాయాల య్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాలు మేరకు స్థానిక స్కూల్ ఆవరణంలోని మరుగుదొడ్డి పై ఏర్పాటుచేసిన బల్బుకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామనికి చెందిన సాంబ అనే వ్యక్తిని విద్యుత్ బల్బు మరమ్మత్తులు చేయమన్నారు. పాఠశాల భవనం పైకి నిచ్చెన పై ఎక్కి బల్బు రిపేరి చేస్తుండగా ఒక్కసారిగా నిచ్చెన జారిపోవడంతో పైనుండి కిందపడి సాంబ తీవ్ర గాయాల పాలయ్యాడు. స్థానికులు గమనించి సాంబను కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

యూజీసీ నిబంధనలపై విధించిన నిలుపుదల ఎత్తివేయాలి

బళ్లారి ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ మరియు ఓబీసీ విద్యార్థులకు సమానత్వం కల్పించేందుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) తీసుకువచ్చిన నిబంధనలపై సుప్రీంకోర్టు విధించిన స్టేను తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ కర్ణాటక రాష్ట్ర దళిత సంఘర్ష సమితి (డి.జి. సాగర్ వర్గం) బళ్లారి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.నిరసన అనంతరం అదనపు జిల్లా కలెక్టర్ మహమ్మద్ జుబేర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డీఎస్సెస్ రాష్ట్ర సంఘటన సమన్వయకర్త ఎ. మానయ్య మాట్లాడుతూ, ఉన్నత విద్యా సంస్థల్లో దళిత, ఆదివాసీ మరియు వెనుకబడిన వర్గాల విద్యార్థులకు సమానత్వం, భద్రత కల్పించేందుకు యూజీసీ రూపొందించిన నిబంధనలు అత్యంత అవసరమని, వాటిపై విధించిన స్టేను వెంటనే ఎత్తివేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయకర్త హెచ్.బి. గంగప్ప, జిల్లా సంఘటన సమన్వయకర్తలు దేవదాస్, హెచ్. ఆంజనేయ, కొలగల్లు మల్లయ్య, భీమ తదితరులు పాల్గొన్నారు. ప్లెక్సీలు, ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు.

పప్పుశనగను మద్దతు ధరతో కొనుగోలు చేయాలి

యల్లనూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రబిలో రైతులు సాగు చేసిన పప్పుశ

పట్టు పరిశ్రమ రైతులను ఆదుకోవడమే మా ధ్యేయం.. ఎమ్మెల్యే రాజు

- కూటమి ప్రభుత్వం రాకతో మళ్లీ పూర్వ వైభవంలోకి పట్టు పరిశ్రమ
- రైతులకు సబ్సిడీతో వ్యవసాయ పరికరాల ను అందజేసిన ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త.

పట్టు పరిశ్రమ రైతులను ప్రభుత్వం ద్వారా ఆదుకోవడమే మా ధ్యేయమని ఎమ్మెల్యే రాజు తెలిపారు. సోమవారం పట్టణంలోని పట్టు పరిశ్రమ కార్యాలయం లో పట్టు పరిశ్రమ పనిముట్లు, రోగ నిరోధక మందులను పట్టు రైతులకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు చేతుల మీదుగా అందజేశారు. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ: గత ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో పట్టు పరిశ్రమను నిర్వీర్యం చేసి రైతులకు రీలర్లకు రావలసిన బకాయిలను చెల్లించకుండా రైతులకు నష్టం చేకూర్చారన్నారు.దీని వల్ల తీవ్రంగా పట్టు రైతులు రీలర్లు నష్టపోవడం జరిగిందని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మడకశిర మండలం గుండుమల గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వచ్చినప్పుడు పట్టు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి పట్టు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని పోవడంతో కొద్దిరోజుల కిందట అసెంబ్లీ సమావేశంలో పట్టు పరిశ్రమలో నెలకొన్న సమస్యలను ప్రస్తావించడంతో సంబంధిత మంత్రులు స్పందించి గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన బకాయిలను మళ్లీ ప్రారంభించడం జరిగిందన్నారు.అందులో భాగంగానే జనరల్ రైతులకు 50 సబ్సిడీ తో మరియు ఎస్సీ ఎస్టీ రైతులకు 90 సబ్సిడీతో యంత్ర పరికరా లను పవర్ స్ప్రేయర్,బ్రష్ కట్టర్ అందిస్తున్నారు, జనరల్ రైతులకు 75 సబ్సిడీతో పాటు ఎస్సీ,ఎస్టీ రైతులకు 90 శాతం సబ్సిడీతో రోగ నిరోధక మందులు అందజేయడం జరిగిందని అన్నారు.వీటితోపాటు పట్టుపురుగుల షెడ్డు నిర్మించుకోవడానికి జనరల్ రైతులకు 75 శాతం సబ్సిడీ లతో పాటు ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 సబ్సిడీ అందివ్వడం జరుగుతోందని అన్నారు. రైతులు మల్బరీకు సంబంధించిన పనిముట్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి శ్రీని వాస్ మూర్తి. రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ. మండల కన్వీనర్ నాగరాజు. ఏడి, హనుమంత రాయప్ప. పట్టు పరిశ్రమ అధికారులు.రైతులు పాల్గొన్నారు.

పట్టు పరిశ్రమ రైతులకు యాంత్రిక పనిముట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు

సేవాఘడ్ పోస్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

శ్రీశ్రీశ్రీ జగదాంబ మాత పదో వార్షికోత్సవం సందర్భంగా సంత్‌శ్రీ సేవాలాల్ మహారాజ్‌వారి 287వ జయంతి మహోత్సవాల సందర్భంగా ఛలో సేవాఘడ్ పోస్టర్లను సోమవారం గిరిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ నెల 13, 14, 15 తేదీల్లో సేవాలాల్ మహోత్సవాలు జరుగుతున్న సందర్భంగా గిరిజన సంఘం నాయకులు ఛలో సేవాలాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ డైరెక్టర్ కాలేనాయక్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు రాంప్రసాద్‌నాయక్, రంగనాయక్, గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట

అంతర్జాతీయ కరాటే పోటీల్లో బ్రిలియంట్ పాఠశాల విద్యార్థి ప్రతిభ

ధర్మవరంటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

హైదరాబాద్ లోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన 5వ ఇంటర్నేషనల్ ఓపెన్ స్టైల్ కరాటే పోటీలో తమ పాఠశాల విద్యార్థి శశికుమార్ రెడ్డి ప్రతిభ కనబరచి పతకాలు సాదించారని పాఠశాల కరస్పాండెంట్ సీవీశేషు తెలిపారు. పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న శశికుమార్ రెడ్డి కటాస్ లో ప్రథమ బహుమతికింద బంగారు పతకం, కుమితేలో ద్వితీయ స్థానంలో వెండిపతకం సాదించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం అభినందనీయమని సీవీశేషు తెలిపారు. శశికుమార్ రెడ్డి ని సోమవారం పాఠశా లలో కరస్పాండెంట్‌తో కరాటే మాస్టర్ రమేశ్, ఉపాధ్యాయులు అభినం దించారు.

అంతర్జాతీయ కరాటే పోటీల్లో పతకాలు సాదించిన విద్యార్థితో పాఠశాల కరస్పాండెంట్, మాస్టర్

ఏపీ ఎన్జీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా భవనారి వెంకటేష్ బాబు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

20 సంవత్సరాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లా ఏపీఎన్జీవో కార్యవర్గంలో జాయింట్ సెక్రటరీగా, ఉపాధ్యక్షులుగా అసోసియేట్ ప్రెసిడెంట్‌గా ప్రస్తుతం ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆరు పర్యాయాలు ఏపీ ఎన్జీజీవో సంఘంలో భవనారి వెంకటేష్‌బాబు సేవలు అభినందనీయమని కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ పేర్కొన్నారు. కామ్రేడ్ అశోక్‌బాబు వద్ద ది కమర్షియల్ టాక్సెస్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా 2013 నుండి 2018 వరకు పనిచేశారన్నారు. తదుపరి కామ్రేడ్ అశోక్ బాబు స్వచ్ఛంద పదవీ విరమణ చేసి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీగా వెళ్లడంతో తదుపరి 2018లో కడపలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఏకగ్రీవ ంగా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనట్లు వారు తెలిపారు. నాటినుండి నేటి వరకు 4వ సారి సెప్టెంబర్ 2025 నందు జరిగిన ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై కొనసాగుతున్నారు. ఏపీఎన్జీ జీవో రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యా సాగర్‌తో 20 సంవత్సరాలుగా అనుబంధంగా ఉన్నారన్నారు. ఏపీ ఎన్జీవో రాష్ట్ర నాయకత్వాలతో కూడా కలిసి పనిచేసిన అనుభవం ఉన్నది. ఏపీ ఎన్జీవో సంఘంలో నిరంతరం సేవలందిస్తున్న కామ్రేడ్ భవనారి వెంకటేష్ బాబును అలపర్తి విద్యాసాగర్ అనంతపురం జిల్లా నుండి ఏపీ ఎన్జీ జీవో రాష్ట్ర కార్యవర్గంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా అవకాశం కల్పించారు. ఏపీ ఎన్జీ జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలు, వాటి పరిష్కారం కోసం ఎంతో నిబద్ధతతో పని పనిచేస్తున్న నాయకుడు అన్నారు. అనంతపురం జిల్లా ఏపీ ఎన్జీ జీవో అధ్యక్షులు మాధవ్ , కార్యదర్శి రవికుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లాలోని 10 తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వారి కార్యవర్గ సభ్యులు సహకరించి నారు. ఏకగ్రీవంగా జరిగిన రాష్ట్ర సంఘ ఎన్నికలలో కామ్రేడ్ అలపర్తి విద్యాసాగర్ మాట్లాడుతూ వారి దీర్ఘకాల సేవలు, అనుభవం, నాయకత్వ లక్షణాలు సంఘానికి మరింత బలం చేకూరుస్తాయని తెలిపారు. వాణిజ్య పన్నుల శాఖలో పలు సమస్యలపై వాటి పరిష్కారానికి నిరం తరం శ్రమిస్తున్న నాయకుడని కొనియాడారు. నూత నంగా ఏపీ ఎన్జీ జీవో రాష్ట్ర ఉపాధ్యక్షు లుగా ఎన్నికైన భవనారి వెంకటేష్ బాబు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన అలపర్తి విద్యాసాగర్ గారికి రుణపడి ఉంటా నని వారి ఆదేశాల మేరకు నిబద్ధతతో నిజాయితీతో విధులను నిర్వర్తిస్తానని తెలియజేశారు . సహకరించిన డివి రమణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారికి కూడా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పలువురు ఉద్యోగులు అధికారులు అభినందనలు శుభా కాంక్షలు తెలియజేశారు. సహకరించిన ఏపీ ఎన్జీ జీవో అనం తపురం జిల్లా అధ్యక్షులు కార్యదర్శి వారి కార్య వర్గ సభ్యులకు మరియు తాలుకాల అధ్యక్ష కార్యదర్శులు కార్యవర్గ సభ్యులకు, సంఘం యొక్క ప్రతి ఒక్క ఉద్యోగికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

భావనారి వెంకటేష్‌బాబు

చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయండి

- ఆర్టీఐ కమీషనర్‌ను కలిసిన మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి

పామిడి, ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

సమాచార హక్కు చట్టాన్ని పారదర్శకంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనావుందని మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి ఆసంస్థ కమీషనర్ ఆధినారాయణను కోరారు. ఇటీవల ఆర్టీఐ కమీషనర్‌గా నియమితులైన ఆధినారాయణను సోమవారం కలిసిన మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి ఆయనుకు పుష్పగుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ కార్యకళాపాలలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచటానికి, అవినీతిని ఆరికట్టడానికి భారత పౌరులకు కల్పించిన ఒక శక్తింతమైన చట్టమే సమాచార హక్కు చట్టం అని తెలిపారు.

నిబద్ధతతో ముందుకు సాగుతున్న ఆధినారా యణను ప్రభుత్వం ఆర్టీఐ కమీషనర్‌గా నియమించటం అభినందించదగ్గ విషయం అన్నారు. ఆర్టీఐ కమీష నర్‌గా ఆధినారాయణ భారత పౌరుల ఆకాంక్షలకు అనుగుణంగా చట్టాన్ని పకడ్బందీగా అ మలు చేస్తూ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరో హించాలని మాజీ ఎంపీపీ పాళ్యం నారాయణరెడ్డి ఆకాంక్షిం చారు. ఈకార్యక్రమంలో కావు నాడు సంఘం జిల్లా అధ్యక్షులు పాండు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ కమీషనర్ ఆధినారాయణకు పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న దృశ్యం

మడకశిర అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి.. ఎమ్మెల్యే రాజు

మడకశిర టౌన్ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పనిచేయాలని టిటిడి బోర్డు మెంబర్, జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పేర్కొన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆర్ అండ్ బి, జాతీయ రహదారి, పంచాయతీరాజ్ ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ:ప్రభుత్వం నుంచి మంజూరైన అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులను సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, ప్రజలకు తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, రాష్ట్ర వక్కలిక చైర్మన్ లక్ష్మీనారాయణ. మాజీ సర్పంచ్ చంద్రప్ప.ఆర్ అండ్ బి డి ఈ, లక్ష్మీనారాయణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మడకశిర అభివృద్ధే లక్ష్యంగా పనిచేయాలి.. ఎమ్మెల్యే రాజు

ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ ఫిబ్రవరి 09 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో సోమవారం సాయంత్రం భారతీయ రిజర్వ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 9 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం సందర్భంగా ప్రజల్లో ఆర్థిక అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతతోనే సరైన ఆర్థిక నిర్ణయాలు సాధ్యమని, ఈ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు బాధ్యతాయుత ఆర్థిక ప్రవర్త నపై అవగాహన కల్పించడం ప్రధాన లక్ష్య మని తెలిపారు. ఈ సందర్భంగా బ్యాంకింగ్ సేవలు, బీమా, పెన్షన్ పథ కాలు మరియు డిజిటల్ ఆర్థిక భద్రతపై వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జి.నరేష్ రెడ్డి తెలిపారు.

అక్షరాస్యత వారోత్సవం పోస్టర్లు ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

రైతు కుటుంబాలకు అండగా టకాయి కీలకపాత్ర

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రైతు కుటుంబాలకు అండగా టకాయ్ కీలకపాత్ర పోషిస్తుందని గోద్రేజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్.కె.రాజవేలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేం నిర్వహించిన ప్రీలాంచ్ సర్వేలో 77 శాతం మంది వరి రైతులు వేగవంతమైన తెగుళ్ల నియంత్రణ, సుదీర్ఘ కాలం పాటు ఉండే ప్రభావం, మెరుగైన పంట ఆరోగ్యాన్ని కోరుకుంటున్నట్లు వెల్లడైందన్నారు. అందుకే జపాన్ కు చెందిన ఐఎస్‌కె సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకొని భారతీయ రైతుల కోసం టకాట్ను అందుబాటులోకి తెస్తున్నామని, సైక్లోప్రిన్ సాంకేతికతతో పనిచేసే ఇది, పురుగులు ఆహారం తీసుకోకుండా తక్షణమే అడ్డుకోవడంతో పాటు సుదీర్ఘ కాలం పాటు తెగుళ్లను అదుపులో ఉంచుతుందన్నారు. ఇప్పటికే మొక్కజొన్న, మిరప, క్యాబేజీ, సోయాబీన్, శనగ, చెరకు పంటల్లో కూడా దీని వినియోగానికి అనుమతులు రాబోతున్న నేపథ్యంలో, మారుతున్న వ్యవసాయ పరిస్థితుల్లో ఉత్పాదకతను పెంచడానికి దోహదపడుతుందన్నారు.

పరీక్షల సమయంలో... పాఠశాలల పర్యవేక్షణ గాలికి...!

గత నెల 31న గుత్తి డిప్యూటీ డీఈఓ పదవీ విరమణ నేటికీ ఇతర అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించని వైనం - దాదాపు రెండు వారాల క్రితమే ప్రతిపాదన పంపించిన డీఈవో నేటికీ స్పందించని విద్యాశాఖ ఉన్నతాధికారులు

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

ఒక అధికారి పదవీ విరమణ పొందుతే ముందుగానే లేదా అదే రోజు ఇతర అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించాల్సిన బాధ్యత ఆ శాఖ ఉన్నతాధికారులదే. కానీ గుత్తి డిప్యూటీ డీఈఓ గత నెల పదవీ విరమణ పొందారు. కానీ ఇంతవరకు ఆయన బాధ్యతలను ఇతర అధికారులకు అప్పగిం చకపోవడం గమనార్హం. జిల్లా విద్యాశాఖలో డీఈవో, డిప్యూటీ డీఈఓ పోస్టులు కీలకం. అందులో రెండు డిప్యూటీ పోస్టులు పోస్టులు ఉన్నాయి. ఆ రెండు పోస్టుల్లో రెగ్యులర్ అధికారులు లేకపోవడంతో గవర్నమెంట్ మేనేజ్మెంట్ లోని ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులకు ఉన్నతాధికారులు అదనపు బాధ్యతలు అప్పగించారు. అందులో గుత్తి డిప్యూటీ డీఈఓ గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్న బెలుగుప్ప మండల విద్యాశాఖ అధికారి 1 పాటిల్ మల్లారెడ్డి గత నెల 31న పదవీ విరమణ పొందారు. ఆయన పదవీ విరమణ పొందే రెండు రోజులు ముందే గవర్నమెంట్ మేనేజ్మెంట్ సీనియారిటీ జాబితా లోని ముగ్గురు అధికారుల పేర్లను ప్రతిపాదిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్జెడి ద్వారా కమిషనర్ కార్యాలయానికి పంపించడం జరిగింది. అందులో ఖాదర్ పేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం బాబు, కనేకల్ మండల విద్యాశాఖ అధికారి 1 లక్ష్మన్న, గుంతకల్ మండల విద్యాశాఖ అధికారి 1 మస్తాన్ రావు పేర్లు ఉన్నాయి. అయితే ఇతర అధికారులకు అది నాకు బాధ్యతలు అప్పగించడానికి జిల్లా విద్యాశాఖ అధికారి దాదాపు 12 రోజుల క్రితమే ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపించినప్పటికీ....నేటికీ ఉన్నతాధికారులు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయకపోవడం గమనార్హం. దీంతో గుత్తి డివిజన్ పరిధిలో దాదాపు 150 కి పైగా ఉన్నత పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయి. ఈ స్కూల్స్ ను పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత డిప్యూటీ డీఈఓదే. అంతేకాకుండా ప్రస్తుతం పదో తరగతి విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక కూడా అమలు అవుతుంది. దీనిపైన విద్యాశాఖ సెక్రెటరీ,కమిషనర్ ప్రత్యేక దృష్టి పెట్టి అమలు చేయిస్తున్నారు. మార్చి 16 నుండి పదో తరగతి పరీక్షలు కూడా ప్రారంభం అవుతున్నాయి. అయితే గుత్తి డివిజన్ డిప్యూటీ డిఇఓ అదనపు బాధ్యతలు ఇతర అధికారు లకు అప్పగించకపో వడంతో ఆ డివిజన్ పరిధిలోని పాఠ శాలల పర్యవేక్షణను గాలికి వదిలేశారు. ఈ విషయం విద్యాశాఖ అధికా రులకు తెలిసినప్పటికీ తదు పరి చారులు తీసుకోక పోవడం పదో తరగతి ఫలితాలు పై ప్రభావం పడే అవకాశం ఉంది. అందువలన కనీసం ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి గుత్తి డిప్యూటీ డిఈఓ అదనపు బాధ్యతలను ఇతర అధికారులకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని వి ద్యార్థుల తల్లిదండ్రులు కోరుతు న్నారు.ఆ ముగ్గురి లోనే పోటీ:తాజాగా గుత్తి డిప్యూటీ డీఈఓ పోస్ట్ ఖాళీ కావడంతో ఆ పోస్ట్ అదనపు బాధ్యతలను ముగ్గురు అధికారులలో ఒకరికి అది నాకు బాధ్యతలు అప్పగించాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఉన్నతాది. కారులకు ప్రతిపాదనలు పంపించారు. ఆ ప్రతిపాదనలో ఉన్న హెచ్ఎం పురుషోత్తం బాబు కు సెన్సూర్ ఉందని ప్రతిపాదనల్లో ఉంది. అయితే అదనపు బాధ్యతలు, ఇన్చార్జ్ బాధ్యతలు అప్పగించడానికి సెన్సూర్ అడ్డు రాదని విద్యాశాఖ అధికారుల ద్వారా అందిన సమాచారం. అయితే ఈయనకు అదనపు బాధ్యతలు రాకూడదని, ఆయన తర్వాత స్థానంలో ఉన్న ఎంఈఓ లక్ష్మన్నకు అదనపు బాధ్యతలు ఇప్పించాలని గతంలో అదే పోస్టులో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఇద్దరు రిటైర్డ్ అధికారులు, గవర్నమెంట్ మేనేజ్మెంట్ లో ఉన్న మరో అధికారి ప్రయత్నాలు చేస్తున్నట్లు విద్యాశాఖలో ప్రచారం జరుగుతుంది. ఈ నేపథ్యంలో ఎవరికి అదనప బాధ్యతలు అప్పగిస్తారన్నది జిల్లా విద్యాశాఖలో తీవ్ర ఉత్కంఠ నెలపొంది. ఈ విషయంపై వివరణ అడిగినందుకు జిల్లా విద్యాశాఖ అధికారికి వార్త రిపోర్టర్ ఫోన్ చేయగా ఆయన స్పందించలేదు.

ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలకు బడ్జెట్ కేటాయించండి లేదా భూమిని కేటాయించండి

- రాయదుర్గం శాసనసభ సభ్యులు, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులుకి వినతి

అనంతపురం న్యూటౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.35 వేల కోట్ల బకాయిలను బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఒకవేళ ఆర్థిక ఇబ్బందుల దృష్ట్యా నగదు రూపంలో చెల్లించలేని పక్షంలో, దానికి సరిపడా విలువ చేసే ఇంటి స్థలాలను ఉద్యోగులకు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. ఈ నెల 11, 2026 నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో, సోమవారం నాడు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకత్వం రాయదుర్గం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులుని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి రాము నాయక్, రాష్ట్ర కార్యదర్శులు, హనుమంతు, మహిళా విభాగ రాష్ట్ర కార్యదర్శి సుజాత,, రాయ దుర్గం తాలూకా అధ్యక్షులు నవీన్ గారు పాల్గొన్నారు. అలాగే జిల్లా నాయకులు వేణుగోపాల్, నాగ రాజు, కలీం, వసంత, రఫీ, మారుతి ప్రసాద్, లలిత కుమారి, తిమ్మ రాజు, ఈశ్వరయ్య, భగీ రథ రెడ్డి , శ్రీనివాసులు, మహే ష్ నాయక్, నీలకం టేశ్వర్ నాయుడు, సుస్మిత, తదితరులు హాజరయ్యారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

భారత పీడిత ప్రజల విముక్తికై పోరాడిన కరువు నేల కలగన్న వీరుడు కామ్రేడ్ రవూఫ్ అమర్ హై!

అనంతపురం, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో సోమవారం కామ్రేడ్ ఎస్ఏ రవూఫ్ మిత్రబృందం ఆధ్వర్యంలో కామ్రేడ్ రవూఫ్ 12వ వర్ధంతి సభను వీకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కామ్రేడ్ రవూఫ్ చిత్రపటానికి కేరళ రాష్ట్రానికి చెందిన మార్క్సిస్ట్ నాయకుడు కామ్రేడ్ అజిత్, విప్లవ రచయితల సంఘం రాష్ట్ర నాయకులు అరసవెల్లి కృష్ణ, పాణి, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కామ్రేడ్ రవూఫ్ అమరహై, భారత విప్లవ ఉద్యమంలో అమరులైన అసంఖ్య వీరులకు విప్లవ జోహార్లు, అమరవీరుల ఆశయాలను కొనసాగిద్దాం నినాదాలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఓపిడిఆర్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ వహించి నారు. ప్రధాన వక్తగా మార్క్సిస్ట్ నాయకుడు కామ్రేడ్ అజిత్ మాట్లాడు తూ..కామ్రేడ్ ఎస్ఏ రవూఫ్ 2014 ఫిబ్రవరి 9వ తారీఖున ఆయన మరణించినారు. ఆయన మరణించి దాదాపుగా 12 సంవత్సరాలు కావస్తున్న దని ఆయన విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు రాజకీయాలకు ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీలో చేరి సమితి ప్రెసిడెంట్ గాను, శాసనసభకు పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడిపోవడం, సిపిఐ పార్టీలో చిలక రావడంతో సిపిఎం పార్టీలో 1964 లో చేరి పుచ్చలపల్లి సుందరయ్య చంద్ర రాజేశ్వరరావు కొండపల్లి సీతారామయ్య సత్యమూర్తితో కలిసి పని చేసినారు. 1967లో పశ్చిమ బెంగాల్‌లో నక్సలబరి గ్రామంలో అమరుడు కామ్రేడ్ చారు మజుందార్ నాయకత్వంలో సాయుధ తిరుగుబాటు పెను మార్పుగా భారతదేశంలో వసంత మేఘ గర్జనగా పేరు అందినది. భారత విప్లవ ఉద్యమంలో కామ్రేడ్ చారు మజుందార్‌తో కలిసి కామ్రేడ్ ఎస్ ఏ రవూఫ్ కలిసి పనిచేయడం జరిగినది. 1971 నుండి 1980 వరకు కొండపల్లి సీతారామయ్య సత్యమూర్తి తో తదితరులతో కలిసి పని చేశారు. రాష్ట్రంలోనే నల్లచెరువులో వడ్డీ వ్యాపారస్తుల ఇంటి మీద దాడి జరిపి ప్రామిసరీ నోట్లో దగ్ధం చేసి అనేకమంది రైతులకు విముక్తి కలిగించడం జరిగినది.సాయుధ పోరాటం తాత్కాలిక విరమణ ప్రజా సంఘాల నిర్మాణం వంటి అంశాల మీద విభేదించినారు. తుపాకి గొట్టం ద్వారానే రాజ్యాధికారంని 1980 సంవత్సరంలో రీ ఆర్గనైజింగ్ కమిటీ ని, తర్వాత కేరళ రామచంద్రన్ తో కలిసి 1981 నుండి 1989 వరక సిపిఐ ఎంఎల్ రెడ్ ఫ్లాగ్ లో కొనసాగి. రామ చంద్రన్ మిత వైఖరిని వ్యతిరేకిస్తూ 1999 సంవత్సరంలో వివిధ రాష్ట్రాలలో క్యాడర్ ను సమీకరించి సిపిఐ ఎంఎల్ నగ్జలబరీ పార్టీని స్థాపించి ఆ పార్టీకి సెంట్రల్ కమిటీ సెక్రటరీగా కొనసాగడం జరిగినది. తర్వాత ఆ పార్టీని పీపుల్స్ వార్ పార్టీలో కి విలీనం చేయడం జరిగినది. అంతర్జాతీయ విప్లవ ఉద్యమం రిమ్ లో భాగస్వామ్యగా ఉన్నారు. 1969లో పార్వతీపురం, సికింద్రాబాద్ కుట్ర పూరిత కేసులు నమోదు కావడం జరిగినది. ఆయన 13 సంవత్సరాలు కారాగార శిక్షను అనుభవించడం జరిగినది. కోర్టుల్లో విప్లవ నినాదాలు చేసి ప్రజల్లో ఉత్తేజాన్ని కలిగించినారు. అనంతపురం జిల్లాలో ప్రజలకు సంబంధించిన అనేక సమస్యలను అధిక వడ్డీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా, హంద్రీ నీవా గాలేరు నగరి తెలుగంగ ప్రాజెక్టులకు నిర్మాణాలు జరగాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలను నిర్మించడం జరిగినది. కామ్రేడ్ ఎస్ఏ రవూఫ్ కమ్యూనిస్టుగా తన జీవితాన్ని ప్రారంభించి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా తన విప్లవపందాను మార్చుకొనలేదు కడవరకు విప్లవపందనే కొనసాగించి రాజీ లేని పోరాటాన్ని చేసి భారతదేశ పీడిత ప్రజల ఆశాజ్యోతిగా వెలుగుందినారు. కామ్రేడ్ రవూఫ్ ఆశయాలను కొనసాగించడమే మనందరి కర్తవ్యం ఆయన కలలు గన్న విప్లవ ఉద్యమాన్ని మరింత బలంగా నిర్మించి పీడిత ప్రజలను విముక్తి చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘన నివాళి. ఈ కార్యక్రమంలో విప్లవ రచయితల సంఘం అరసవెల్లి కృష్ణ, పాణి ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేమన, అనంత హక్కుల పోరాట సంఘం కార్యదర్శి సోమర రాహుల్, తుమచర్ల సర్పంచ్ మల్లేష్, మహాత్మ పూలే యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్ర చ